# 'గైట్'లో రక్తమూల కణాల దానంపై అవగాహన

రాజానగరం, జనవరి 9: గైట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్త మూలకణాల దానంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధాత్రి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి తులసీ పద్మశ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. లుకేమియా, తలసేమియా తదితర వ్యాధులతో బాధపడుతూ చివరి దశలో ఉన్న వారికి స్టెతుసెల్స్‌ను ఎక్కిండం ద్వారా ప్రాణాలు రక్షించేందుకు సహాయం చేయవచ్చన్నారు. అవగాహన లేక అవసరమైన స్థాయిలో దాతలు లభ్యం కాక కొంత మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రక్త మూల కణాలు దానానికి సంబంధించి తమ ధాత్రి సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. గైట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన 50 మంది విద్యార్థులు రక్త మూల కణాలు దానం చేసేందుకు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీగౌరీరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తులసీ పద్మశ్రీ

ఆంధ్రజ్యోతి Wed, 10 January 2018
epaper.andhrajyothy.com//c/252715